క్లుప్తంగా

పోరాటాల చైతన్య స్ఫూర్తి ఎంసీపీఐ(యూ)

సూర్యాపేట అర్బన్: పోరాటాల చైతన్య స్ఫూర్తి ఎంసీపీఐ(యూ) అని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎస్కే నజీర్ అన్నారు. గురువారం మేడే సందర్భంగా పలువురు యువకులు ఎంసీపీఐ(యూ)లో చేరారు. చందుపట్ల పవన్, కళ్యాణ్, కనుకు సతీష్, చింత శ్యామ్, గుండె ప్రణయ్, చీమ శివలతోపాటు సుమారు 15 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి నక్క శ్రీనివాస్, సోమగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంపు సీజ్

నూతనకల్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును రెవెన్యూ అధికారులు గురువారం రాత్రి సీజ్ చేశారు. ఆర్ఐ కర్ణాకర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. తాళ్లసింగారం గ్రామ శివారులోని ఉగ్గిడి వెంకన్న వ్యవసాయ భూమిలో నిల్వ ఉంచిన సుమారు 25ట్రిప్పుల అక్రమ ఇసుక నిల్వలను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు. ఇసుక అవసరం ఉన్నవారు మన ఇసుక – మన వాహనం ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు.

ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి



తిమ్మాపురంలో బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

అర్వపల్లి : బడి ఈడు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల నోడల్ అధికారి, తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కుంభం ప్రభాకర్ కోరారు. గురువారం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ జరిపి, ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం జి.చంద్రారెడ్డి, ఏఏపీ చైర్‌పర్సన్ కర్నాటి శైలజ, జానయ్య, బూర్గుల రాంబాబు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ రఘువీర్‌రెడ్డి

నాగారం : ప్రజల రక్షణ కోసమే పోలీసు వ్యవస్థ ఉందని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గురువారం అర్వపల్లిలో ఎంపీడీఓ గోపికి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కేసాని రాహుల్ వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గ్రామసభ పెట్టకుండా జాబితా తయారుచేసి పంపారని చెప్పారు. నిరుపేదలు, వితంతువులకు మొదట అవకాశం కల్పించాలని కోరారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో సీతారామాంజనేయ స్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చి బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఈ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు సంద్యాల సైదులు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పందిరి రాంరెడ్డి, సలిగంటి వీరేంద్ర, ఎండీ అబీద్, సోమయ్య, మల్లయ్య, దామోదర్‌రెడ్డి, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

ఘనంగా మేడే వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో మేడే వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. కార్మిక అమర వీరులకు నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



పెన్‌పహాడ్: దోసపహాడ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో..



తుంగతుర్తి : సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ..



సూర్యాపేట అర్బన్ : సీపీఎం జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



సూర్యాపేట అర్బన్ : ఎర్రజెండా ఎగురవేస్తున్న సీపీఐ నాయకులు



సూర్యాపేట అర్బన్ : ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..



సూర్యాపేట : మేడే ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



సూర్యాపేట అర్బన్ : ఎర్రజెండా ఎగురవేస్తున్న సీపీఎం నాయకులు



సూర్యాపేట అర్బన్ : జెండా ఎగురవేస్తున్న మాస్‌లైన్ నాయకులు



సూర్యాపేట అర్బన్ : టిప్పర్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సూర్యాపేటటౌన్: జెండావిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు



చివ్వెంలలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



అర్వపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..



తిరుమలగిరి : సీపీఎం ఆధ్వర్యంలో..



తుంగతుర్తి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



మద్దిరాల : కుక్కడం గ్రామంలో..



ఆత్మకూరు(ఎస్) : మేడే వేడుకల్లో పాల్గొన్న నాయకులు



నాగారంలో జెండాను ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు



నూతనకల్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



తిరుమలగిరి : సీపీఐ ఆధ్వర్యంలో..



పెన్‌పహాడ్ : ఐఎన్‌టీయూసీ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో..



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో..



నూతనకల్ : సీపీఎం ఆధ్వర్యంలో..

7వ తేదీ వరకు ఇంటిపన్ను చెల్లిస్తే రాయితీ

సూర్యాపేట అర్బన్ : 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ నెల 7 వరకు ఇంటి పన్ను చెల్లిస్తే 5శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ యజమానులు, వ్యాపార, వాణిజ్య సంస్థల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యాలయం ప్రారంభం

అర్వపల్లి : అర్వపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కార్మిక సంఘం కార్యాలయాన్ని ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాగి లింగయ్య, కుంభం మధుసూదన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కూర జహంగీర్, సీఐటీయూ మండల ఇన్‌చార్జ్ యాకలక్ష్మి, మచ్చ నర్సయ్య, సైదయ్య, ప్రేమయ్య, పాల్వాయి లింగమల్లు, అల్లెయ్య, అంజయ్య, వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

రూ.50లక్షలు మంజూరు

తుంగతుర్తి : తూర్పుగూడెం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి ఎండోమెంట్ ద్వారా రూ.50లక్షలు మంజూరైనట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావు తెలిపారు. తాను సొంతంగా రూ.10 లక్షలు ఎండోమెంట్ వారికి డిపాజిట్ చేయగా ఎండోమెంట్ అధికారులు దేవాలయ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేశారని అన్నారు. గుడి నిర్మాణం పనులు త్వరలో జరుగుతాయని తెలిపారు. అనంతరం గ్రామస్తులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య, యాదగిరి, వెంకన్న, మహేందర్, సుధాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన టిప్పర్.. డ్రైవర్‌కు గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన టిప్పర్

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల జాతీయ రహదారిపై జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని టిప్పర్ ఢీకొంది. గురువారం తెల్లవారుజామున నకిరేకల్ వైపు నుంచి తుంగతుర్తి వైపు వెళ్తున్న టిప్పర్ బొల్లంపల్లి సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో టిప్పర్ డ్రైవర్ కమలేష్‌యాదవ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని 108 అంబులెన్స్‌లో సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో టిప్పర్ ముందుభాగం ధ్వంసమైంది.

పశు వైద్యశిబిరం

అర్వపల్లి : అర్వపల్లి, తిమ్మాపురం పశువైద్యశాలల ఆధ్వర్యంలో గురువారం ఆయా ఆస్పత్రుల పరిధిలోని గ్రామాల్లో పశు వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్ఓ కేఎస్ఎస్ పద్మ, సిబ్బంది మధుసూదన్, యాకయ్య, సురేందర్, లింగయ్య, అర్జున్ పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

పెన్‌పహాడ్ : ప్రమాదవశాత్తు ఎల్‌టీ విద్యుత్ తీగ తెగిపడి గడ్డివాము దగ్ధమైన సంఘటన కేశ్లాతండాలో గురువారం చోటు చేసుకుంది. తండాకు చెందిన భూక్య కుర్వా తన మూడు ఎకరాల గడ్డివామును తండా శివారులో నిల్వ ఉంచాడు. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ ఎల్‌టీ లైన్ తెగిపడి మంటలు లేచి గడ్డివాముపై పడ్డాయి. దీంతో గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో వారువచ్చి మంటలు ఆర్పారు.

సాయిమందిరంలో పూజలు

అర్వపల్లి: అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే హనుమాన్ మాలధారులు అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో మందిర అర్చకుడు సాయి, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

సైకిల్‌యాత్ర యువతకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : ఈ నెల 27న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి సైకిల్ యాత్రగా వెళ్లిన యువతకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గురువారం క్యాంపు కార్యాలయంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ యాత్రలో పాల్గొన్న యువకులతోపాటు వారికి సహకారం అందించిన వెన్న రవితేజ రెడ్డి, గాలి సాయి, చల్లా లక్ష్మీకాంత్‌లను అభినందించారు.

ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి

చివ్వెంల : ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూర్యాపేట జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య అన్నారు. మేడే సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, కామన్ హెల్త్ సర్వీస్ సహకారంతో సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, డిఫెన్స్ కౌన్సిల్స్ బొల్లెద్దు



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు

వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ దావుల వీరప్రసాద్, గేమ్స్ కార్యదర్శి ధరావతు వీరేష్ కుమార్, సీఎస్‌సీ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడరూరల్ : ది కోదాడ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గాన్ని కోదాడలోని ఆ సంఘం కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్ది శేషగిరిరావు, ఉపాధ్యక్షులుగా అబ్దుల్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చకిలం వెంకటేశ్వరరావులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా కార్యవర్గం ఐదేళ్లు కొనసాగుతుందని తెలిపారు. మేడే సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నాగారం : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, సిబ్బందికి పేస్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీఓ రవి అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మారయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో గత 19 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నా పేస్కేల్ అమలుకు నోచుకోలేదన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేసే ఉద్యోగుల మాదిరిగానే ఉపాధిహామీ ఉద్యోగులకు కూడా పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ ముక్కంటి, విజయలక్ష్మి, సురేష్, రాంనరేష్, టీఏలు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

భానుపురి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన జగదీష్‌రెడ్డి సమాజంలో విలువలు లేని మాటలు మాట్లాడడం తగదన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజకీయాల్లో డబ్బులు పోగొట్టుకున్నారని, జగదీష్‌రెడ్డిలా సంపాదించుకోలేదన్నారు. జగదీష్‌రెడ్డికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాల్సిన అవసరం లేద తెలిపారు.



మాట్లాడుతున్న కొప్పుల వేణారెడ్డి

రాజీనామా చేస్తే జగదీష్‌రెడ్డికి ఓటమి తప్పదని అన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు ధరావత్ వీరన్ననాయక్, చింతమళ్ల రమేష్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం, ఊరేగింపు

తిరుమలగిరి : తిరుమలగిరి జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతిలో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం బ్యాండ్ వాయిస్తూ బొలెరో వాహనంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, ఉపేంద్ర, సత్తిరెడ్డి, జానయ్య, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో విద్యార్థులను ఊరేగిస్తున్న ఉపాధ్యాయులు

నాగారం : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వర్ధమానుకోట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని సట్టు సోని 511 మార్కులు సాధించడంతో గురువారం ఉపాధ్యాయులు ఆమెను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ హెచ్ఎం బురహానోద్దీన్ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు సట్టు సోని 511, చర్లపల్లి హేమలత 509, గండమళ్ల సిరివెన్నెల 490 మార్కులు సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో 23 మంది



నాగారం : వర్ధమానుకోటలో విద్యార్థిని సోనిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు పరీక్ష రాసి 23 మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. వెంకటేశ్వర్లు, ఎం.రాజు, పి.నర్సయ్య, సీహెచ్ రవి, కె.రమేష్, ఎండీ రఫీ, ప్రవీణ్, డేవిడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.